నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తెలంగాణకు హరితహారం

హైదరాబాద్ శుక్రవారం 3-7-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 291 పేజీలు: 4 వెల: రూ.1/-

కేబినేట్ విస్తరణ అనంతరం మంత్రులతో సమావేశమైన మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్

మధ్యప్రదేశ్‌లో కేబినేట్ విస్తరణ

28మందికి కొత్తగా మంత్రివర్గంలో చోటు
జ్యోతిరాదిత్య సింధియా వర్గానికి పెద్దపీట

భోపాల్,జులై2(ఆర్ఎన్ఎ): మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రివర్గాన్ని విస్తరించారు. కొత్తగా 28 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ గురువారం ఉదయం వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన మంత్రివర్గంలో అత్యధికులు జ్యోతిరాదిత్య సింధియా వర్గానికి చెందినవారు కావడం విశేషం. కాంగ్రెస్‌తో విభేదాల అనంతరం బీజేపీలో చేరి రాజ్యసభకు ఎన్నికైన సింధియా తనతో పాటు వచ్చిన ఎమ్మెల్యేలకు మంత్రివర్గ విస్తరణలో తన వర్గీయులకు పదవులు దక్కించుకోవడంలో తన బలాన్ని నిరూపించుకున్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో సింధియా వర్గంతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు గోపాల్ భార్గవ, ఇమార్తి దేవి, ప్రభురామ్ చౌదరి, ప్రధుమాన్ సింగ్ తోమర్‌తో పాటు సిందియా అత్త, బీజేపీ ఎమ్మెల్యే యశోధర రాజే సింధియాలు ఉన్నారు.

కమల్‌నాథ్‌తో ఏర్పడిన విభేధాలతో కాంగ్రెస్ పార్టీకి మార్చి 10న రాజీనామా చేసిన సింధియా బీజేపీలో చేరారు. సింధియాతో పాటు 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు రాజీనామా చేయడంతో కమల్‌నాథ్ ప్రభుత్వంలో రాజకీయ సంక్షోభం తలెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత, మార్చి నెలలో సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ బాధ్యతలు చేపట్టారు. నెల రోజుల తర్వాత మంత్రిమండలిలోకి ఐదుగురిని తీసుకున్నారు. అయితే రాజ్యసభ ఎన్నికలతోపాటు, కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన జ్యోతిరాదిత్య సింధియాతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఎవరెవరికి మంత్రిమండలిలో చోటుకల్పించాలనే అంశంపై స్పష్టత లేకపోవడంతో క్యాబినెట్ విస్తరణ ఇన్నిరోజులుగా వాయిదాపడుతూ వస్తున్నది. దీనికి తోడు లాక్‌డౌన్ ఉండడంతో మంత్రివర్గ విస్తరణ చేపట్టలేదు. తాజాగా గురువారం 28 మంది మంత్రులు ప్రమాణం చేయడంతో శివరాజ్ సింగ్ ప్రభుత్వంలో పూర్తి కేబినెట్ కొలువు దీరినట్లయింది. క్యాబినెట్ విస్తరణ అనంతరం కొత్త మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన 28మందితో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు.

శివరాజ్‌సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత క్యాబినెట్‌ను విస్తరించడం ఇది రెండోసారి. మార్చి 23న ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణం స్వీకారం చేసిన తరువాత ఏప్రిల్‌లో కేవలం ఐదుగురిని మంత్రులుగా క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. రెండోసారి మంత్రివర్గ విస్తరణలో చాలామంది సీనియర్ ఎమ్మెల్యేలకు, కొత్తవారికి అవకాశం దక్కింది. గోపాల్ భార్గవ, విజయ్‌సింగ్, జగదీశ్ దేవ్‌దా, బిన్‌హులాల్‌సింగ్, యశోదరరాజే సింధియా, భూపేంద్రసింగ్, అదాల్‌సింగ్ కన్సాన, బ్రిజేంద్ర ప్రతాప్‌సింగ్, విశ్వాస్ సారంగ్, ఇమర్తిదేవి, డాక్టర్ ప్రభురామ్ చౌదరి, మహేంద్రసింగ్ సిసోడియా, ప్రద్యుమ్నసింగ్ థోమర్, ప్రేమ్‌సింగ్ పటేల్, ఓ ప్రకాశ్ సక్లేచ, ఉషా ఠాకూర్, అరవింద్ భదోరియా, డాక్టర్ మోహన్ యాదవ్, ఇందర్‌సింగ్ పర్మార్, రామ్‌ఖేల్‌వాన్ పటేల్, భరత్ సింగ్ కుశ్వాహ, రామ్‌కిశోర్ కన్వారే, బ్రిజేంద్రసింగ్ యాదవ్, గిరిరాజ్ దన్దోటియా, సురేశ్ ధకడ్, ఓపీఎస్ భదోరియా, హరిదీప్‌సింగ్ దంగ్, రాజవర్ధన్‌సింగ్, ప్రేమ్‌సింగ్ దట్టిగన్ మంత్రులుగా నియమింపబడ్డారు.

బరీహ్యాబిటేషన్ సెంటర్‌లో కాల్పుల
దుండగుడి తూటలాకు 24మంది దుర్మరణం

మెక్సికో,జులై2(ఆర్ఎన్ఎ): మెక్సికోలోని ఇరాపుయాటో సిటీలో బుధవారం కాల్పుల కలకలం రేగింది. రీహ్యాబిటేషన్ సెంటర్‌లో ఒక వ్యక్తి విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో 24 మంది అక్కడికక్కడే చనిపోగా.. మరో ఏడుగురికి గాయాలయ్యాయని పోలీసులు చెప్పారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడ్డా డని అన్నారు.. దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. లోకల్‌గా డ్రగ్స్ వ్యాపారం చేసేవవాళ్లే ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాలన్నీ చెల్లాచెదురుగా పడి.. రక్తంతో సంఘటనా స్థలం భయానకంగా మారిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. మెక్సికోలో ఇలాంటి గొడవలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి. జూన్10న ఒక రీహ్యాబిటేషన్ సెంటర్‌లో ఒక వ్యక్తి కాల్పులకు పాల్పడటంతో 10 మంది చనిపోయారు. మెక్సికో సిటీలో వాయిలెన్స్‌ను కంట్రోల్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రెసిడెంట్ ఆండ్రెస్ మన్యుయెల్ చెప్పిన కొద్ది రోజులకే ఇలాంటి ఘటనలు జరిగాయి. దీంతో ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. డ్రగ్స్ బిజినెస్ చేసేవాళ్లు ఈ రీహ్యాబిటేషన్ సెంటర్లపై తరచూ దాడికి పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో పోయిన ఏడాది ఆగస్టులో జరిగిన దాడిలో 26 మంది చనిపోయారు.

రవిప్రకాశ్‌పై ఇడి కేసు నమోదు

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదుచేసింది. ఆయనతోపాటు మరో ఇద్దరు టీవీ9 మాతృసంస్థ అయిన ఏబీసీఎల్ నుంచి 2018-19 మధ్య కాలంలో రూ.18 కోట్లు అనుమతి లేకుండా ఉపసంహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఆ సంస్థ ప్రతినిధులు గతేడాది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్టోబర్‌లో పోలీసులు కేసు నమోదుచేశారు. దీని ఆధారంగా ఈడీ తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్, ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ను నమోదు చేసింది. ఇదే విషయంలో గత అక్టోబర్‌లో బంజారా హిల్స్ పోలీసులు రవిప్రకాశ్‌ను అరెస్టు చేశారు. తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

కంటోన్మెంట్ అభివృద్ధిపై మంత్రి హరీశ్‌రావు సమీక్ష

హైదరాబాద్, జులై 2: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇతర సమస్యలపై ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, కంటోన్మెంట్ సీఈఓలు చంద్రశేఖర్, అజిత్‌రెడ్డి, బోర్డు సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ సమస్యలపై నేడు రెండో రోజు సమావేశం జరుగుతుంది. నిన్న మంత్రులు మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఐర్లాండ్‌లో ఘనంగా పివి శతజయంతి వేడుకలు

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, ఉగ్రవాదం వంటి అనేక సమస్యతో భారతదేశం సతమతవ ఎవుతున్న సమయంలో తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, సమర్థవంతగా పరిపాలన సాగించారని ఐర్లాండ్ తెలంగాణ జాగృతి అధ్యక్షుడు పల్లె సంతోష్ అన్నారు. ఐర్లాండ్‌లో మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు శతజయంతి ఉత్సవాలను తెలంగాణ జాగృతి ఘనంగా నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వం పీవీ శతజయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించడం సంతోషించదగిన విషయమని పేర్కొన్నారు. ఐర్లండ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐర్లండ్ తెలంగా జాగృతి ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి మెట్టు, ప్రవాస భారతీయులు ఉపేందర్ రెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాస్ కార్ప్, శ్రీనివాస్ ఎల్లంపల్లి, శ్రీకాంత్, రమణారెడ్డి, శ్రీనివాస్ వెచ్చ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పట్టాలపై శవాలు..పక్కనే ఏడుస్తున్న బాలుడు
రంగంలోకి దిగిన పోలీసులు

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): ఢిల్లీలో దారుణం జరిగింది. ప్రమాదమే జరిగిందో.. ఆత్మహత్యకు పాల్పడ్డారో గానీ రైలు పట్టాలపై గురువారం ఉదయం మూడు మృతదేహాలు పడిఉన్నాయి. ఆ మృతదేహాల పక్కనే

స్వల్ప గాయాలతో మరో బాలుడు ఏడుస్తూ పడి ఉన్నాడు. తూర్పు ఢిల్లీలోని మండవాలీ రైల్వేస్టేషన్ వద్ద ఈ హృదయవిదారక దృశ్యం కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. స్వల్పంగా గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం లాలాబహదూర్ శాస్త్రి ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. మృతులు మండవాలీ రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే కాలనీకి చెందిన కిరణ్, తన ఇద్దరు పిల్లలుగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలు పడి ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే ఆ ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నదని, అయితే కచ్చితంగా ఏం జరిగిందో తెలుసుకోవడానికి తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని వారు చెప్పారు.

తెలంగాణలో 18 ప్రైవేటు ల్యాబ్‌ల్లో టెస్టులు
ఐసిఎంఆర్ గైడ్‌లైన్స్ మేరకు అనుమతి

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): తెలంగాణ వ్యాప్తంగా 18 ప్రైవేటు ల్యాబ్‌లకు కరోనా పరీక్షలు నిర్వహించేందుకు ఐసీఎంఆర్ అనుమతిచ్చింది. దీంతో గత 15 రోజుల నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీల వైద్య ఆరోగ్యశాఖ అధికారుల బృందం ప్రైవేటు ల్యాబ్‌ల కరోనా పరీక్షల నిర్వహణను పరిశీలించి.. లోపాలను గుర్తించింది. 48 గంటల్లో లోపాలను సవరించు కోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కొన్ని ల్యాబ్‌లు తప్పులను సరిదిద్దుకున్నాయి. ఈ నేపథ్యంలో... కరోనా శాంపిల్స్ సేకరించే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు డిజ్ ఇన్‌ఫెక్షన్ కోసం నాలుగు రోజుల పాటు స్వచ్ఛందంగా కరోనా పరీక్షలు నిలిపివేస్తున్నట్టు ప్రైవేటు ల్యాబ్‌లు ప్రకటించాయి. ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బంది శాంపిల్స్ సేకరించి పంపిస్తే పరీక్షలు నిర్వహిస్తామని తెలిపాయి. నేరుగా ల్యాబ్‌కు వచ్చి పరీక్షలు చేయించుకేనే అనుమానితుల శాంపిల్స్ మాత్రం సేకరించబోమని స్పష్టం చేశాయి. ఈనెల 6 నుంచి తిరిగి కరోనా పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించాయి.

క్షణించిన వరవరరావు ఆరోగ్యం
కుటుంబ సభ్యులకు సమాచారం

ముంబై,జులై2(ఆర్ఎన్ఎ): విప్లవ రచయితల సంఘం విరసం నేత వరవరరావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు మహారాష్ట్రలోని తలోజా జైలు సిబ్బంది ఆయన భార్యకు ఫోన్ చేసి సమాచారం అందించారు. ప్రస్తుతం తలొజా జైల్లో ఉన్న ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని జైళ్ల శాఖ తెలిపింది. వరవరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భీమా కోరేగావ్ కేసులో వరవరరావు అరెస్ట్ అయ్యారు. వరవరరావు అనారోగ్యంగా ఉన్నారని, బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపున లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌ను కొద్దిరోజుల క్రితం కోర్టు కొట్టివేసింది. భీమా కోరేగావ్ కేసులో వరవరరావు కీలక నిందితుడని, ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో కోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. ప్రధాని నరేంద్ర మోదీ హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై 2018 నవంబర్‌లో అరెస్టయిన వరవరరావును తొలుత మహారాష్ట్ర పుణెళిలోని ఎరవాడ జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎరవాడ నుంచి నవీ ముంబైలోని తలోజా జైలుకు తరలించారు. తలోజా జైలులో కరోనా బారిన పడి ఒకరు మరణించినట్లు ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ నేపథ్యం లో వృద్ధుడైన తమ తండ్రిని జైలు నుంచి విడుదల చేయాలంటూ వరవరరావు కుమార్తెలు ఇటీవల మహా రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తదితరులకు లేఖలు కూడా రాశారు. అనారోగ్యం వార్త అందుకున్న కటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు.

పర్యావరణ పరిరక్షణకే మొక్కల పెంపకం

ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి
మంత్రి పువ్వాడ అజయ్ పిలుపు

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): వాతావరణ సమతుల్యతను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అందుకే ప్రతి ఒక్కరు విధిగా ముక్కలు నాటాలని.. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మొక్కలు నాటడం..వాటిని కాపాడం అలవాటు కావాలన్నరు. ఇది ప్రతి ఒక్కరి విధి అని అన్నారు. ఆరో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉదయం ఖైరతాబాద్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో మంత్రి పువ్వాడ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరిత రాష్ట్రంగా మార్చాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్య మన్నారు. హరిత ఉద్యమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పర్యావరణ సమతుల్యతను సాధించి, తెలంగాణను పచ్చగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. విరివిగా మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండని పిలుపు నిచ్చారు. హరిత తెలంగాణెళి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. 24 శాతం ఉన్న అడవులను 33 శాతం పెంచే వరకు హరితహారం కొనసాగిస్తామని చెప్పారు. ఈ సంవత్సరం మరో 30 కోట్లు నాటేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఏడాది ప్రత్యేకంగా పండ్లు, పూల, చింత చెట్లు అధికంగా నాటుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలు ముందుకు వచ్చి ప్రతి మొక్కనూ సంరక్షించాలని కోరారు.

హైదరాబాద్ ఆర్టీఏ కార్యాలయం ట్రాన్స్‌పోర్ట్ భవన్‌లో మొక్కలు నాటిన రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

చరిత్రలో నేటినిజం



కం॥ పొడిన మోదుల సైనను
వేడుక నిడు శత్రు చూపు వీక్షణంబున్
గూడిన దర్శకుడని... నే
"నా భూర్గోపాల కృష్ణ"న భినందింతున్॥

(జులై 3 దర్శకుడు ఆదూర్ గోపాలకృష్ణ జననం..)

-రాధశ్రీ

సెల్: 9494481210

ప్రసిద్ధ కవి "పాటవెలదుల" సృష్టికర్త
డా॥ వడ్డేపల్లి కృష్ణ
మరియు
నేటినిజం దిన పత్రిక
సంయుక్త ఆధ్వర్యంలో

ప్రతినెలా ఉత్తమ "పాట వెలదుల"కు బహుమతులు

ప్రతినెలా ఉత్తమ పాట వెలదుల్ని రచించిన రచయితలకు
ప్రథమ బహుమతి రూ.1,116/-
ద్వితీయ బహుమతి రూ.750/-
తృతీయ బహుమతి రూ.500/-లతో పాటు
ప్రశంసాపత్రం అందజేయబడును.

'పాట వెలదుల' లక్షణం: ప్రతిపాదంలో 4 పాదాల్లోనూ 5 సూర్యగణాలు (హంస పంచకం) ఉండాలి.

అంటే "ఆటవెలది"లో 2వ, 4వ పాదంలో పాటించే హంస పంచకాన్ని అన్నిపాదాల్లో పాటించాలి.

5 సూర్యగణాల మాత్రల నిడివి 15 మాత్రలు. మాత్రాగణనం 'పాట' లక్షణం.

హంస పంచకం 'ఆటవెలది'లక్షణం.
ఈ వినూత్న పద్య ప్రయోగానికి "పాటవెలది" అని పేరుపెట్టనైనది.

'పాట వెలది' పద్య ఉదాహరణకు:
"పల్లెలందు వీచు పైరగాలి
పట్నమందు లేచు పొడుగాలి
ప్రియముగాను మనిషి పీల్చుగాలి
కలుషితమ్ము అయె కర్మగాలి"

ఇలా కనీసం **5 పద్యాల్ని** రచించి 'నేటినిజం' పత్రికకు ప్రతినెలా **20వ తేదీలోగా** పంపించాలి. ప్రతినెల నెలాఖరులో ఫలితాల్ని ప్రకటించి రచయితలకు బహుమతుల్ని **'నేటినిజం'** వేదికగా అందజేయడం జరుగుతుంది.

సందేహాలకు డా॥ వడ్డేపల్లి గారిని 9246541699లో సంప్రదించండి.
రచనలు పంపవలసిన ఈమెయిల్:
E-mail : netinizam2020@gmail.com

కరోనా చికిత్సలపై అలసత్వం తగదు

నేటినిజం
శుక్రవారం 3-7-2020

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే విషయంలో మాటల్లో కాకుండా చేతల్లో చూపాల్సిన అసవరం ఉంది. కరోనాపై వస్తున్న విమర్శలపై పాలకులు ఎదురుదాడి చేయకుండా లోపాలను గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.గతంలో పెద్దగా పరిచయం లేని వైరస్ కావడంతో కరోనాను డీల్ చేయడం కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవమే అయినా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న అనుభవాలు ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయి. దీంతో మనం మరిత జాగరూకతతో ముందుకు సాగాలి. ప్రజలకు మేమున్నామన్న భరోసా పాలకలు నుంచి పూర్తిస్థాయిలో రావాలి. ప్రజలు ఎంతగా జాగ్రత్తలు పాటిస్తున్నా ఇప్పుడు కరోనా అదరిని పకలించే స్టేజికి వచ్చింది. రాష్ట్రంలో కరోనా టెస్టుల విషయంలో సర్కారు తీరును హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టిన నేపథ్యంలో దీనిని ఓ సూచనగా తీసుకుని ప్రభుత్వం పటిష్టమైన చర్యలకు పూనుకోవాలి. వేయికోట్లు అయినా ఖర్చు పెడతామన్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఒక్క ప్రాణం కూడా పోకుండా వైద్య సేవలను పటిష్టం చేయాలి. వైరస్ మహమ్మారి కోరలు చాచిన టైంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని హైకోర్టు మండిపడడమే గాకుండా అలాంటి వాతావరణమే ఇప్పుడు ఉంది. సర్కారు స్వయంగా నిర్దేశిరచుకున్న మేరకు కూడా టెస్టులు చేయలేక పోవడం అలసత్వమేనని స్పష్టం చేసింది. ఇరుగు పొరుగు రాష్ట్రాలు లక్షల సంఖ్యలో టెస్టులు చేస్తున్న సమయంలో తెలంగాణలో అలా చేయక పోవడంపై సహజంగానే హైకోర్టు నిలదీసింది. టెస్టులు చేస్తున్నా మని చెప్తున్నా... ప్రజల ఆందోళనలు, సెల్ఫీలు చూస్తుంటే ఎక్కడా అలాంటి పరిస్థితి లేదని అర్థం చేసు కోవాలి. దీనిపై భేషజాలు అవసరం లేదు. రాష్ట్ర సర్కారు నిర్వాకం ప్రజల జీవించే హక్కును కాలరాసేలా ఉందని హైకోర్టు కామెంట్ చేసిందంటే దారుణ పరిస్థితులు ఉన్నాయని గుర్తించక తప్పదు. రాష్ట్రంలో కరోనా టెస్టుల తీరు, చికిత్సల పై దాఖలైన సుమారు పది పిల్స్‌పై చీఫ్ జస్టిస్ ఆర్ఎస్ చౌహాన్, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డిల డివిజన్ బెంచ్ బుధవారం విచారణ కొనసాగించింది. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వ తీరును తప్పుపట్టింది.కరోనా టెస్టులు, కేసులకు సంబంధించిన వివరాలను ఎందుకు దాచిపెడుతున్నారని సర్కారును ధర్మాసనం ప్రశ్నించింది. ఇదిలావుంటే ఐసీఎంఆర్‌రూల్స్ ప్రకారం టెస్టులు చేస్తున్నామని సీఎస్ సోమేశ్ కుమార్, సౌకర్యాల్లేక టెస్టులు చేయడం ఆపేశామని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు చెప్తున్నారు. ఈ దశలో కరోనాపై పారదర్శకంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి. హైకోర్టు ఆగ్రహాన్ని సూచనగా స్వీకరించి నిపుణలతో చర్చించి కరోనా వ్యాప్తి నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే కరోనా చికిత్సలకు ప్రాధాన్యం పెంచాలి. ఆస్పత్రులను పటిష్టం చేయాలి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ జరక్కుండా చూడాలి. పిపిఇ కిట్లు, మాస్కులు, శానిటైజర్లు తదితరాలకు లోటు రాకుండా చూడాలి. నిజంగా మొదట్లో రోజూ సమీక్షించిన విధంగానే ఇప్పుడు కూడా అలాగే చేస్తూ వైరస్ వ్యాప్తిని అడ్డుకోవాలి. మొన్నటి దాకా లాక్‌డౌన్‌తో కట్టడిగా ఉన్న ప్రజలకు ఇప్పుడు నిజంగానే కరోనా భయం పట్టుకుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది కూడా కరోనా బారిన పడుతున్న తీరు చూశాక సామాన్యుల్లో ఓ రకమైన భయం బయలుదేరింది. ఎక్కడ తమకు అంటుకుంటుందో అన్న ఆందోళనా నెలకొంది. కరోనా కలకలంపై ఇప్పుడు ప్రజల్లో నిజంగానే ఆందోళన నెలకొంది. దీనికితోడు కరోనా టెస్టుల్లో ఆసల్యం..త్వరగా రాని ఫలితాలు..మందు లేదన్న విషయాలపై ప్రచారం పెరగడంతో మరింత ఆందోళన కనిపిస్తోంది. మొత్తంగా ఇప్పుడు వ్యాధి వస్తే ఎలా ఉండాలన్నది చర్చిస్తు న్నారు. ముందు జాగ్రత్తలపై ఆరా తీస్తున్నారు. మనకే వైరస్ సోకితే ఎలా అని డాక్టర్లను సంప్రదిస్తున్నారు. మొత్తంగా ప్రజల్లో చావు భయం

పట్టుకుంది. వ్యాధి నుంచి కోలుకోవడం, కోలుకోలేకపోవడం బాధితులకు అందే చికిత్సపైనా ఆధారపడి ఉంటుంది. వైరస్ వ్యాప్తి తీవ్రత, వనరుల లభ్యతపై చికిత్స ఆధారపడి ఉంటుంది. వైరస్ శరవేగంగా, విస్తృతంగా వ్యాపిస్తుంటే ఉంటే బాధితులందరికీ అవసరమైన స్థాయిలో చికిత్స అందకపోవచ్చు. కోవిడ్19 వ్యాధి వల్ల వృద్ధులు, అప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, ఆడవారితో పోలిస్తే మగవారు చనిపోయే ఆస్కారం ఎక్కువని అంటున్నారు. నడివయసువారి కన్నా వయసు బాగా పైబడినవారిలో మరణాల రేటు పదింతలు ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని చెబుతున్నా.. వయసులో ఉండి ఎలాంటి జబ్బులు లేనివారు కూడా మరణిస్తున్నారు. ఈ దశలో ప్రజలు పొట్టపోసు కోవడానికి బయటకు రాక తప్పడం లేదు. అయినా బయటకు రావాలంటనే జనం భయపడుతున్నారు. మామూలు జలుబు, తుమ్ములకు కూడా జడుసుకుంటున్నారు. ఈ మహమ్మారి మనచెంతకే వచ్చిందన్న ఆందోళనలో ఉన్నారు. దీంతో ఎక్కడికి వెళ్లాలన్న భయం వెంటాడుతోంది. వైరస్ సోకిన సమయానికి ఆరోగ్యంగా ఉన్న వారితో పోలిస్తే మధుమేహం, అధిక రక్తపోటు లేదా గుండెజబ్బులు, లేదా శ్వాసకోశ వ్యాధులున్న బాధితుల్లో మరణాల రేటు ఐదింతలు ఎక్కువగా ఉంటుంది. మహిళలతో పోలిస్తే మగవారిలో మరణాల రేటు కొంచెం ఎక్కువగా ఉంది. ఏయేప్రాంతంలో ఏయే వర్గాలకు ఎంత ముప్పుందనే దానిపై పూర్తి వివరాలు ఇంకా అందుబాటులోకి రాలేదు. వేర్వేరు ఇన్‌ఫెక్షన్ల కారణంగా మరణాల రేట్లను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. కొత్త వైరస్ కావడంతో కేసులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలు తెలియడం లేదు. ఏదైనా వైరస్ వ్యాపించి నప్పుడు అది సోకిన ప్రతి ఒక్కరూ వైద్యులను సంప్రదించరు. అత్యధిక వైరస్‌ల విషయంలో ఇలాగే జరుగుతుంటుంది. వైరస్ సోకిన లక్షణాలు తక్కువ స్థాయిలో ఉంటే అత్యధికులు వైద్యులను సంప్రదించరు. అందువల్ల బాధితుల లెక్కింపులో ఇలాంటి కేసులు అన్నీ పరిగణనలోకి రాకపోవచ్చు. అందువల్ల వైరస్ టెస్టులు పెంచి, వ్యాధినివారణ చర్యలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే ప్రజల్లో భరోసా పెరగలదు. హైకోర్టు సూచనలను సీరియస్‌గా పరిగణించి కరోనా టెస్టులు, చికిత్సకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

అసదుద్దీన్ వ్యాఖ్యలు సంకుచిత ధోరణికి నిదర్శనం

–పివిపై విమర్శలను తిప్పికొట్టిన పలువురు నేతలు

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): పివి శతజయంతి వేడుకలు ప్రారంభమైన వేళ ఎంఐఎం పార్టీ అసదుద్దీన్ ఓవైసీ పివి నరసింహారావును ఉద్దేశించిన విమర్శలపై దుమారం రేగుతోంది. ఆయన తీరుపై అన్ని పార్టీల నేతలు మండిపడుతున్నారు. ఎఐఎం స్వార్థ రాజకీయ పార్టీ అని, ఎవరి అవసరం ఉంటే వారితో జతకడుతుందని విమర్శిస్తున్నారు. పివి ఆర్థికవేత్త కాదని, సంఘ సంస్కర్త కాదంటూ ఆయన ఎద్దేవా చేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ చరిత్రలో వివాదాశీల నేత పివి అని అసద్ వ్యాఖ్యానించారు. పివిని విమర్శిస్తూ రాసిన ఓ పాత న్యూస్ ఆర్టికల్‌ను ఓవైసీ తన ట్వీట్‌కు అటాచ్ చేశారు. బాబ్రీ కూల్చివేతపై ఓ పుస్తకాన్ని కోట్ చేస్తూ ఏం అవార్డులు ఇచ్చారన్నది ముఖ్యం కాదని, ప్రధానిగా ఉండి బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుమతిచ్చిన అదే ప్రదేశంలో ఆలయ నిర్మాణానికి సహకరించిన వ్యక్తిగా చరిత్ర పివిని గుర్తుంచుకుంటుందని ఓవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బిజెపి తొలి ప్రధాని పివి నరసింహారావు అని స్కాలర్ ఏజి నూరానీ కరెక్ట్‌గానే చెప్పారని తన ట్వీట్‌లో ఓవైసీ పేర్కొన్నారు. దీనిపై అబద్దాలు మాట్లాడుతూ అసద్ మహామేధావిని విమర్శించడం రాజకీయ కుత్సితం అన్నారు. యూపిఏ 1లో భాగస్వామిగా ఉన్న ఎంఐఎం 2008 సంవత్సరంలో మాసబ్‌ట్యాంక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ వేకు పివి పేరు పెట్టడాన్ని వ్యతిరేకించింది. అప్పటి సిఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంఐఎం నాయకులను ఒప్పించి పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేగా నామకరణం చేయించారు. ప్రస్తుతం పివిపై ఓవైసీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అసద్ వ్యాఖ్యలు ఎంఐఎం సంకుచిత మనస్తత్వాన్ని తెలియచేస్తున్నాయని బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శించారు. తెలంగాణ గడ్డ మీద పుట్టిన ఎంఐఎం పార్టీ నాయకులు పివి ఆర్థిక సంస్కరణ ఫలాలను ఆస్వాదిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి గొప్ప వ్యక్తిపై చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ గడ్డమీద పుట్టిన బిడ్డగా పివికి ఎంఐఎం గౌరవం ఇవ్వాలన్నారు. దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు శతజయంతి వేడుకలను ప్రభుత్వం ఏడాది పాటు నిర్వహిస్తున్న సమయంలో ఇలాంటి విమర్శలు సరికాదని మాజీ ఎమ్మెల్యే ఎన్వి ప్రభాకర్ అన్నారు. ఇది స్వార్థ,సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

హాంగ్‌కాంగ్‌పై చైనాకు ఝలక్

–పరిస్థితులను గమనిస్తున్నామన్న భారత్

జెనీవా,జులై2(ఆర్ఎన్ఎ): హాంకాంగ్‌పై నేషనల్ సెక్యూరిటీ లాను బలవంతంగా రుద్దుతున్న చైనా చర్యలను నిశితంగా గమనిస్తున్నామని ఐక్యరాజ్యసమితిలో భారత్ నిర్మొహమాటంగా ప్రస్తావించింది. ఇండియన్ కమ్యూనిటీకి చెందిన వారి సంఖ్య ఎక్కువగా ఉన్న హాంకాంగ్ పరిణామాలను నిష్పాక్షికంగా పరిష్కరించాలని ఐక్యరాజ్య సమితిని ఇండియా కోరింది. కొత్త చట్టం వల్ల హాంకాంగ్ వాసుల స్వేచ్ఛను చిదిమేసే ప్రమాదం ఏర్పడిందని, స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నాయని భయాందోళనలు నెలకొన్నాయి. దీనిపై యూఎన్‌లో ఇండియా అంబాసిడర్, శాశ్వత ప్రతినిధి రాజీవ్ కే చందర్ మాట్లాడారు.

చర్చల పేరుతో వెన్నుపోటు పొడిచిన ధూర్త చైనాపై భారత్ ముప్పెట దాడి కొనసాగిస్తోంది. 59 చైనా యాప్‌ల నిషేధంతో కమ్యూనిస్ట్ దేశం ఆర్థిక పునాదులను కదిలించిన భారత్ తాజాగా హాంకాంగ్ విషయంలో చైనా అనుసరిస్తున్న వైఖరిపై కూడా దృష్టి సారించింది. హాంకాంగ్‌పై పూర్తిపట్టు సాధించేందుకు చైనా కొత్త జాతీయ భద్రతా చట్టాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. నిరసన తెలిపేందుకు హాంకాంగ్ ప్రజలకున్న ప్రజాస్వామిక హక్కులను కాల రాసేందుకు ఉద్దేశించిన ఈ చట్టంపై ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. నిరసన కారులకు దారుణ శిక్షలు అమలు చేసే అవకాశాన్ని చైనాకు ఈ కొత్త చట్టం కల్పిస్తోంది. దీంతో చైనాకు భారత్‌కు మరో ఝలకిచ్చేందుకు రేడీ అయింది. హాంకాంగ్ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని ఐక్యారాజ్యసమితి సమావేశంలో నర్మగర్భంగా వ్యాఖ్యానించిన భారత్..మీపై కూడా మేము ఓ కన్నేసే ఉంచామని కమ్యూనిస్టు దేశానికి పరోక్షంగా గట్టి వార్నింగే ఇచ్చింది. హాంకాంగ్‌లో చైనా వ్యతిరేక నిరసలు ప్రారంభమైన తరువాత భారత్ స్పందించడం ఇదే తొలిసారి కావడంతో చైనా తీరును ఉపేక్షించబోమని భారత్ చెప్పకనే చెప్పినట్టైంది.

పాస్‌పోర్టుకు కూడా ఆధార్ తప్పనిసరి

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): ఈ ఏడాదిలో జూలై ని చాలా కీలకమైన రోజుగా చెప్పుకోవచ్చు. ఆదాయపు పన్ను, ఆధార్‌కు సంబంధించిన రూల్స్‌లో కూడా మార్పు వచ్చింది. ఇకపై ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయాలంటే కచ్చితంగా ఆధార్ నెంబర్ ఇవ్వాల్సిందే. ఆధార్ నెంబర్ కలిగి లేకపోతే ఇకపై ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయడం కుదరదు. దీంతో జూలై నుంచి ఆధార్ ప్రాధాన్యం మరింత పెరిగిందని చెప్పాలి. అంతేకాకుండా ఆధార్ కార్డు లేకపోతే పాన్ కార్డు కూడా తీసుకోవడం కుదరకపోవచ్చు. విదేశీ వ్యవహారాల శాఖ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. పాప్‌పోర్ట్ తీసుకోవడానికి ఆధార్ నెంబర్ కచ్చితంగా ఉండాలని తెలియజేసింది. అంటే జూలై 1 తర్వాత మీరు పాస్‌పోర్ట్ తీసుకోవాలని యోచిస్తే.. తప్పనిసరిగా ఆధార్ నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కూడా పీఎఫ్ అకౌంట్‌తో ఆధార్ కచ్చితంగా లింక్ చేసుకోవాలని ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. అలాగే పెన్షన్ తీసుకుంటున్న వారు కూడా ఆధార్ నెంబర్ వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. ఆధార్ లింక్ చేసుకోవడం వల్ల ఖఈ పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు సులభంగానే విత్‌డ్రా చేసుకోవచ్చు.

మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు

ప్రారంభించిన మంత్రులు

ఒంగోలు,జులై2(ఆర్ఎన్ఎ): ఒంగోలు జిల్లాలో తొలిసారిగా మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏపీ మంత్రులు ప్రారంభించారు. వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి బాలినేని, మానవవనరుల శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలోని రెండో వేలం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకును కొనుగోలును ప్రారంభించడం ఇదే ప్రథమమని అన్నారు. రైతుల వద్ద ఉన్న చివరి పొగాకు బ్లేడ్‌ను కొనుగోలు చేస్తామని, పొగాకు రైతులు అధైర్యపడవద్దని సూచించారు. కరోనా కష్టకాలంలోనూ పొగాకు రైతులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు.

కరోనా తీవ్రతపై కనిపించని ఖచ్చితమైన ఆధారాలు

ఒక్కో దేశంలో ఒక్కో విధంగా వ్యాప్తి
లక్షణాలు లేకున్నా సంక్రమిస్తున్న కరోనా

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): కరోనా భయం తీవ్రంగా ఉండడంతో ఇప్పుడు మామూలు జలుబు ఉన్న వారు సైతం ఇప్పుడు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలకు క్యూ కట్టారు. ఎక్కడిక్కడ ప్రజలు టెస్టులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే టెస్టు ఫలితాలు ఆసల్యంగా రావడంతో ఆందోళన నెలకొంది.

కొందరికి టెస్టు ఫలితాలు వచ్చే వరుకు చికిత్సకు అనుమతి ఇవ్వకపోవడంతో వారు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కరోనావైరస్ కేసుల్లో మరణాల రేటు ఒక్కో దేశంలో ఒక్కోలా కనిపిస్తుండటంతో వ్యాధి తీవ్రత ఎలా ఉంటుందన్న దానికి ఖచ్చితమైన లెక్కలు లేవు. వైరస్ సోకిన లక్షణాలు స్వల్పంగా ఉన్నవారిని గుర్తించడంలో కొన్ని దేశాలు మెరుగ్గా ఉండగా, మరికొన్ని దేశాలు బాగా వెనకబడి ఉన్నాయని లండన్ పరిశోధనలో తేలింది. కేవలం అధికారికంగా నమోదైన కేసుల ప్రాతిపదికగానే లెక్కగట్టే మరణాల రేటు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మరణాల రేటు లెక్కించే సమయానికి ప్రాణాలతో ఉన్న బాధిత వ్యక్తి తర్వాత చనిపోయే ఆస్కారం కూడా ఉంది. అదే జరిగితే, మరణాల రేటును తక్కువగా లెక్క కట్టినట్లు అవుతుంది. ప్రతి వెయ్యి కరోనావైరస్ కేసుల్లో ఐదు నుంచి 40 కేసుల్లో రోగి మరణించే ఆస్కారం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. వెయ్యి మందిలో తొమ్మిది మంది అంటే దాదాపు ఒక శాతం మంది బాధితులు చనిపోయే ప్రమాదం ఉంటుంది.

ఇకపోతే మన వాతావరణంలో వైరస్ పెద్దగా జీవించదని తొలుత అంతా భావించారు. దీనికి భయపడాల్సిన పనిలేదని మంత్రి ఈటెల రాజేందర్ భరోసా ఇచ్చారు. కానీ పరిస్థితి మారింది. మరణాల రేటు రెండు శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండే ఆస్కారముందని నిపుణులు చెప్పారు. బాధితుల వయసు, లింగం, ఆరోగ్య స్థితి, వారు నివసించే ప్రాంతంలో ఉండే ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థ లాంటి అంశాలపై కోవిడ్19 మరణాల రేటు ఆధారపడి ఉంటుంది.

ఇలాంటి ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రవేత్తలు మరణాల రేటును అంచనా వేస్తారు. వైరస్ అందరిపైనా ఒకే విధంగా ప్రభావం చూపడం లేదని తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తయితే దీనికి మందులు లేవన్న విషయం ప్రజలను బాగా కలవరపెడుతోంది. అందుకే మామూలు జలుబు సోకినా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇలాంటి వారి భయాలు తొలగాలంటే పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. సోషల్ మీడియాలో దుష్ప్రచారంతో పాటు, ఆరోగ్య సూత్రాలపై చేస్తున్న వ్యాప్తిని అరికట్టాలి. ప్రభుత్వమే నిర్దిష్ట సమాధానాలు ఇవ్వాలి. పరిశుభ్రతను పాటించడం అలవాటు చేసుకోవాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచడం చేయాలి. పారిశుద్య పనులను విస్తృతం చేయాలి. అప్పుడే ప్రజల్లో కూడా నమ్మకం పెరుగుతుంది. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం తక్షణావసరం.దేశంలో కరోనా వైరస్ సోకిన వారి సంఖ్య ఒక్కొక్కటిగా పెరుగుతుండడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రకాలుగా వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటోంది. వదంతులు ప్రచారాన్ని అడ్డుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తోంది. ఎప్పటికప్పుడు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటోంది. కరోనాపై సరైనా ప్రచారమే మందు. అందుకు ప్రజలను సన్నద్ధం చేయాలి.

ప్రజల అప్రమత్తతే కరోనాకు మందు

ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి
ఎండలో నిలబడడం,వేడినీళ్లు తాగడం చేయాలి
పరిశుభ్రతపై ప్రచారం చేయాలని నిపుణుల సూచన

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): శీతలంగా ఉండే వాతవరణంలోనే కరోనా వైరస్ ఎక్కువ కాలం బతుకుతుందని పి÷–పటి వరకు తేలిన నిజం. అలాగే శానిటైజర్లు వాడి ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, మాస్కుఉల కట్టుకోవడం మినహా చేయగలిగింది లేదని నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఇకపోతే కరోనా వైరస్ నుంచి రక్షించుకునేందుకు యునిసెఫ్ కొన్ని సూచనలు చేసింది. వైరస్ ఎక్కడ, ఎంత సేపు బతుకుతుందో తెలయిచేసింది. అది సోకకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను వివరించింది. కరోనా గాలి నుంచి సోకదని, వస్తువులపై మాత్రమే ఉంటుందని తెలిపింది. వైరస్ అంటిన వస్తువులను ముట్టుకుని నోరు లేదా ముక్కు దగ్గర చెయ్యి పెడితేనే వైరస్ అంటుతుంది. వస్తువుల మీద ఉన్న వైరస్ బతికేది కేవలం 12 గంటలే. నీళ్లు, సబ్బుతో కడిగితే వైరస్ పోతుంది. బట్టలపై 9 గంటల పాటు వైరస్ బతుకుతుంది. రెండు గంటలు ఎండలో ఆ బట్టలను పెడితే వైరస్ చచ్చిఎ ోతుంది. 6 నుంచి 27 డిగ్రీల టెంపరేచర్ వద్ద వైరస్ బతకదు. కాబట్టి మన దగ్గర దాని మనుగడ అంతంతే. వేడి నీళ్లు, ఎండకు ఉండడం ద్వారా వైరస్‌ను చంపేయొచ్చు. తరచూ వేడి నీళ్లు తీసుకోవడం అసవరమని సూచిస్తున్నారు. కరోనా పాజిటివ్ వచ్చి కోటుకున్న వారు చెబుతున్నది కూడా ఇదే. వేడినీళ్లు తాగడం, విటమిన్ సి తీసుకోవడం తదితర జాగ్రత్తలు చెబుతున్నారు. అందువల్ల ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఐస్ క్రీమ్,కూల్‌డ్రింకుల వంటి వాటిని తీసుకోకపోవడం మంచిది. వైరస్‌లోని కణం సైజు 400 నుంచి 500 మైక్రాన్లు ఉంటుంది. చేతులపై వైరస్ ఉండేది కేవలం 10 నిమిషాలే. శానిటైజర్లతో కడిగితే వైరస్‌ను చంపేయొచ్చు. వేడి ఉప్పు నీటితో గార్గిల్స్‌ను తీసుకుంటే టాన్సిల్స్‌కు కారణమయ్యే క్రిములను చంపేయొచ్చు. కరోనా రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించడంతో పాటు జర్వం, జలుబు లాంటి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించింది. కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలపింది. తరచూ చేతులు కడుక్కోవాలి. తుమ్ములు, దగ్గు వచ్చేటప్పుడు కర్చీఫ్ లేదా టిష్యూ అడ్డుపెట్టుకోవాలి. దీని ద్వారా కరోనా వైరస్‌తో పాటు ఇన్‌ఫ్లుయెంజా లాంటి పలు అంటువ్యాధులను నివారించవచ్చని తెలపింది. విద్యార్థులు, యువతకు ఈ సమాచారం తెలియజేయడం ద్వారా మరింత మందికి అవగాహన కల్పించవచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని రాష్ట్రాలు ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని కేంద్రం కోరింది.

నూతన సాగు విధానంతో అధిక లాభాలు : మంత్రి కొప్పుల

జగిత్యాల,జులై 2 : ప్రత్యేక వ్యవసాయ విధానం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని రాఘవపట్నం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఆరు సంవత్సల్లోనే వలసలు, ఆత్మహత్యలు లేని తెలంగాణగా ఆవిర్భవించిందన్నారు. పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందన్నారు.

ప్లాస్మా దానానికి ముందుకు రండి

కోలుకున్న వారికి ఢిల్లీ సిఎం పిలుపు
తొలి ప్లాస్మా కేంద్రానికి శ్రీకారం

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి బారినపడి కోలుకున్నవారు ప్లాస్మా దానం చేయాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ప్రజలను కోరారు. ఢిల్లీలో ప్లాస్మా బ్యాంక్ ఏర్పాటు చేసినందున దీనికి వరివిగా దాతలు ముందుకురావాలన్నారు. గురువారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశంలోనే మొట్టమొదటిది అయిన ప్లాస్మా బ్యాంకును ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాస్మా దానం చేయాలనుకునే వారు 1031 నంబర్‌కు ఫోన్‌కాల్ ద్వారాగానీ, 8800007722 నంబర్ వాట్సాప్ మెసేజ్ ద్వారా గానీ సమాచారం ఇవ్వాలని కేజ్రివాల్ సూచించారు. ఇప్పటికే కరోనా మహమ్మారి బారినపడి కోలుకున్నవారు ప్లాస్మా దానం చేయవచ్చని ఢిల్లీ సీఎం చెప్పారు. అయితే ప్లాస్మా దాతల వయసు 18 ఏండ్లకు తగ్గకుండా, 60 ఏండ్లకు మించకుండా ఉండాలని, బరువు 50 కేజీలకు పైగా ఉండాలని తెలిపారు. ఈ అర్హతలన్నీ ఉన్నవారు కరోనా రోగులకు ఎ÷–లాస్మా దానం చేయవచ్చని చెప్పారు. అయితే బాలింతలు, బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు ప్లాస్మా దానానికి అర్హులు కాదన్నారు. ప్లాస్మా దానం చేయాలనుకునే వారు పైన పేర్కొన్న 1031కుగానీ, వాట్సాప్ నంబర్‌కుగానీ సమాచారం ఇస్తే.. డాక్టర్లు మిమ్మల్ని సంప్రతించి మీ అర్హతకు సంబంధించి తుదుపరి ధృవీకరణ చేస్తారని అరవింద్ కేజ్రివాల్ చెప్పారు.

ఇక రష్యా జీవితకాలపు అధ్యక్షుడిగా పుతిన్

–రాజ్యాంగ సవరణకు ప్రజల ఆమోదం

మాస్కో,జులై2(ఆర్ఎన్ఎ): రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ జీవితాంతం కొనసాగేలా చేసిన యత్నాలు ఫలించాయి. గతంలోనే ఆయన ఇలాంటి చర్యలతో కొంత ఫలితం సాధించగా తాజాగా ఇక జీవితకాలం అధ్యక్షుడిగా కొనసాగేలా రాజ్యాంగ సవరణకు ఆమోదం వేయించుకున్నారు. 2036వ సంవత్సరం వరకు పుతిన్ అధ్యక్షుడిగా కొనసాగడానికి ఆ దేశ ప్రజలు ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణకు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ఓటింగ్‌లో 73శాతం మంది అనుకూలంగా ఓటు వేసినట్లు ఆ దేశ ఎన్నికల సంఘం వెల్లడించింది. దేశాధ్యక్ష పీఠంపై ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 2036 వరకు కొనసాగేందుకు వీలు కల్పించే రాజ్యాంగ సంస్కరణలను రష్యా ప్రజలు ఆమోదించారు. ఈ మార్పులపై ప్రజాభిప్రాయ సేకరణకుగాను వారంరోజుల పాటు నిర్వహించిన ఎన్నికలు బుధవారంతో ముగిశాయి. ఈ ఓటింగ్‌లో 63శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73శాతం ఓటర్లు తాజా సంస్కరణలకు అనుకూలంగా ఓటేసినట్లు ప్రాథమిక ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని రష్యా కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. దీంతో ఇక పుతిన్ మళ్లీ ఎన్నికలకు వెళ్లకుండా అధ్యక్షుడిగా కొనసాగనున్నారు.

జైళ్లకూ విస్తరించిన కరోనా

ఆందోళనలో జ

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ మాధవ్ వైద్య

న్యూఢిల్లీ, జులై 02:ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని శ్రీకాంత్ మాదవ్ వైద్య బాధ్యతలు చేపట్టారు. అదే సమయంలో ఆయన చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గానూ వ్యవహరిస్తారు.

ఇండియన్ అయిల్ మరియు ఇండియన్ ఆయిల్ టాంకింగ్ లిమిటెడ్ యొక్క స్వతంత్ర శుద్ధి అనుబంధ సంస్థ, హిందుస్థాన్ ఉర్వారక్ డ రసాయన్ లిమిటెడ్ తో సహా టెర్మినలింగ్ సేవలను అందించే మరో జాయింట్ వెంచర్. ఈ జాయింట్ వెంచర్ మూడు ప్రపంచ స్థాయి ఎరువు ప్లాంట్లను నిర్వహిస్తుంది. రత్నగిరి రిఫైనరీ డ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ బోర్డులో ఉన్న శ్రీ వైద్య ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. అదే విధంగా ఓ/బ పెట్రెనెట్ ఎల్.ఎన్.జి. లిమిటెడ్ బోర్డులో డైరక్టర్ గా కూడా ఉంటారు.

ఈ బాధ్యతలు చేపట్టడానికి ముందు, అక్టోబర్ 2019 నుంచి శ్రీ వైద్య ఇండియన్ ఆయిల్ బోర్డ్ లో డైరక్టర్ (రిఫైనరీస్) గా పని చేశారు. వారి నుంచి కార్పొరేషన్ సేవలను శ్రీ సంజీవ్ సింగ్ చేపట్టారు.

రూర్కెలాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన కెమికల్ ఇంజనీర్, వైద్య మరియు పెట్రో కెమికల్స్ కార్యకలాపాల్లో 34 సంవత్సరాల అనుభవం ఉంది. ఆయన తొలి నాళ్ళలోనే భారతదేశపు అతిపెద్ద క్రాకర్ ప్లాంట్ ? ఇండియన్ ఆయిల్ యొక్క యొక్క ప్రధాన నిర్వాహక విభాగం అయిన పానిపట్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్ తో దశాబ్దం పాటు అనుభవాన్ని కలిగి ఉన్నారు. రిఫైనరీ ? పెట్రో కెమికల్స్ ఇంటిగ్రేషన్ యొక అన్ని కోణాల్లో నైపుణ్యం కలిగిన భారతీయ చమురు మరియు గ్యాస్ పరిశ్రమలో ఎంపిక చేసిన సాంకేతిక నిపుణుల్లో ఆయన కూడా ఒకరు కావటం దీర్ఘకాలిక చమురు మరియు గ్యాస్ పరిశ్రమ స్థిరత్వానికి ప్రయోజనకారిగా ఉండనుంది.

ఉత్పత్తులను సజావుగా సరఫరా చేయటం, పర్యావరణ అనుకూల వ్యాపార కార్యకలాపాలు మరియు ఆరోగ్యకరమైన శుద్ధి మార్జిన్ లకు భరోసా ఇవ్వడానికి మిస్టర్ వైద్య ప్రాధాన్యత అందిస్తున్నారు. ఇండియన్ ఆయిల్ లో డైరక్టర్ (రిఫైనరీస్) మరియు అంతకు ముందు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ (రిఫైనరీ ఆపరేషన్స్) గా ఉన్న కాలంలో అనేక రిఫైనరీ విస్తరణ మరియు పెట్రో కెమికల్ ప్రాజెక్టులకు అధ్యక్షత వహించారు. ఆయన దేశ వ్యాప్తంగా బి.ఎస్- ఎఎ గ్రేడ్ ఆటో ఇంధనాలను సకాలంలో రోల్ అవుట్ చేశారు. ఎఓ- కంప్లైంట్ బంకర్ ఇంధనం (0.5% సల్ఫర్) మరియు కార్పొరేషన్ యొక్క రిఫైనరీలలో జీవ ఇంధనాలు మరియు టూజీ /త్రీజీ ఇథనాల్ మిశ్రమ ఇంధనాలకు సంబంధించిన ప్రాజెక్టులతో గ్రీన్ ఎనర్జీ ఆఫరింగ్స్, హిమాలయాల యొక్క ఎత్తైన ప్రాంతాలకు ప్రత్యేక శీతాకాల-గ్రేడ్ డీజిల్ సరఫరాను ప్రారంభించి, విస్తరించారు.

నిరూపితమైన సాంకేతిక ప్రతిభ, భవిష్యత్తులో సిద్ధంగ ఉన్న వ్యాపార చాతుర్యం మరియు ప్రజలను కేంద్రీకృతం చేసే నాయకత్వ శైలితో, సమగ్ర మేజర్ గా కార్పొరేషన్ వృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం మరియు వినూత్నమైన, స్థిరమైన ఇంధన్ పరిష్కారాల యొక్క బలమైన దృష్టిని శ్రీ వైద్య పెంపొందింపజేస్తారని శ్రీ ఆర్.చిదంబరం, జనరల్ మేనేజర్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్, ఇండియన్ ఆయిల్ ? సదరన్ రీజియన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

భారత్ అమెరికాకు సహజ భాగస్వామి

అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే బంధాన్ని మరింత బలోపేతం చేస్తా

వర్చువల్ ప్రచారంలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జోసెఫ్ బైడెన్

వాషింగ్టన్,జులై2(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఉన్న జోసెఫ్ బైడెన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నవంబర్‌లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో.. బైడెన్ ఓ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవేళ తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే, భారత్‌తో బంధాన్ని బలోపేతం చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అమెరికాకు భారత్ సహజ భాగస్వామి అని, తమ ప్రభుత్వం ఆ దేశానికి అత్యున్నత ప్రాధన్యత కల్పిస్తుందన్నారు. మా భద్రత, వారి భద్రత దృష్ట్యా .. భారత్‌తో బంధం కీలకమైందన్నారు. భారత్‌తో భాగస్వామ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకమే కాదు, అత్యంత ముఖ్యమైందని కూడా బైడెన్ తెలిపారు. ఒబామా పాలనలో అమెరికా మాజీ ఉపాధ్యక్షుడిగా ఎనిమిదేళ్ల పాటు బైడెన్ బాధ్యతలు నిర్వర్తించారు. దశాబ్దం క్రితం అమెరికా, భారత్ మధ్య పౌర అణు ఒప్పందం కుదర్చడంలో తాను పాత్ర పోషించినట్లు బైడెన్ తెలిపారు. తానెప్పుడూ ఇండియాకు పెద్ద మద్దతుదారుడినే అని తెలిపారు. నవంబర్ ఎన్నికలు చాలా కీలకమని, అది అమెరికా ఆత్మ కోసం జరుగుతున్న పోరాటమని ఆయన అన్నారు. కరోనా వైరస్‌ను ట్రంప్ సర్కార్ ఎదుర్కొన్న తీరును బైడెన్ తప్పుపట్టారు.

ఏపీని వణికిస్తున్న కరోనా వైరస్

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదర్తికి పాజిటివ్

సచివాలయంలోనూ కరోనా కలకలం

అమరావతి,జులై 2(ఆర్ఎన్ఎ): అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కరోనా బారిన పడ్డారు. ఆయనతో పాటు గన్‌మన్, ఇద్దరు కుటుంబ సభ్యులకూ వైరస్ సోకినట్టు తెలిసింది. ఎమ్మెల్యేతో సన్నిహితంగా ఉన్న మరో 16 మందికి బుధవారం కరోనా పరీక్షలు నిర్వహించారు. ఏపీ సచివాలయం, అసెంబ్లీలలో మరోసారి కరోనా కలకలం రేపింది. సచివాలయంలో మరో పది మంది ఉద్యోగులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అలాగే అసెంబ్లీలో మరో ఇద్దరు ఉద్యోగులు కరోనా బారిన పడ్డారు. దీంతో సచివాలయం, అసెంబ్లీలలో కలిపి కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 30కి చేరింది. వరుసగా కేసులు పెరుగు తుండటంతో సచివాలయ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఇరిగేషన్ శాఖలో తాజాగా మూడు పాజిటివ్ కేసులు నమోదుఅవడంతో ఆ శాఖలో ఉద్యోగులకు ఈనెల 14 వరకు వర్క్ ఫ్రమ్ హోంకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపోతే ఎపిలో కరోనా నిర్ధారణ పరీక్షలు తొమ్మిది లక్షల మార్కును అధిగమించాయి. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి బుధవారం ఉదయం 9 వరకు 28,239 పరీక్షలు నిర్వహించడం ద్వారా.. మొత్తం అమలు చేశారు. కట్టడి ప్రాంతాల్లో ఇప్పటికీ పరీక్షలు 9,18,429కి చేరాయి. గడిచిన అది కొనసాగుతూనే ఉంది. చిన్నగా మొదలైన 24 గంటల్లో కరోనా నుంచి కోలుకున్న 477 వైరస్ ఈ వంద రోజుల్లో ప్రమాదకర మంది డిశ్చార్జ్ అయ్యారు. దీంతో ఇప్పటి స్థాయిలో విజృంభించింది. అతి తక్కువ వరకూ కోలుకున్న వారి సంఖ్య 6,988కు కాలంలోనే రాష్ట్రంలో 15,252 మందికి చేరింది. కొత్తగా 657 కేసులు నమోదు వ్యాపించింది. అధికారిక లెక్కల ప్రకారం కావడంతో మొత్తం కేసులు 15,252కి కరోనా కారణంగా 193 మంది చేరాయి. వీటిలో ఇతర రాష్ట్రాల చెందిన చనిపోయారు. సర్కారు లెక్కలకు అందని కేసులు 2,036 ఉండగా, విదేశాల నుంచి కరోనా చావులు ఇంకా ఎన్నో? అంతుచిక్కని వచ్చిన వారికి సంబంధించినవి 736. ప్రశ్నగానే ఉంది. ఏపీలో కరోనా కట్టడికి కొత్తగా ఆరుగురి మృతితో మొత్తం మరణాల నాలుగు దశల్లో లాక్‌డౌన్ అమలు చేసినా సంఖ్య 193కి చేరింది. యాక్టివ్ కేసులు వైరస్ వ్యాప్తి తగ్గలేదు. విదేశాల నుంచి 8,071 ఉన్నాయి. రాష్ట్రంలో కరోనా వచ్చిన వారితో మొదలై... ఇప్పుడు స్థానికుల మహమ్మారిని కట్టడి చేసేందుకు చర్యలు ద్వారా సమూహ వ్యాప్తిని తలపించేలా మొదలుపెట్టి వందరోజులు దాటింది. పట్టణాల నుంచి మారుమూల ప్లలెలదాకా తొలిసారిగా లాక్‌డౌన్‌ను అమలు చేసిన వైరస్ దూసుకుపోయింది. లాక్‌డౌన్ అమల్లో మార్చి 25న రాష్ట్రంలో 10 కరోనా పాజిటివ్ ఉన్న రోజుల్లో తక్కువ కేసులు నమోదవగా.. కేసులే ఉన్నాయి. అప్పట్లో విదేశాల నుంచి సడలింపులు పెంచిన కొద్దీ కొత్తగా వైరస్ వచ్చిన 17వేల మందిని పరీక్షించగా 10 బాధితులు భారీగా పెరగడం ఆందోళనకర మందికి వైరస్ సోకినట్టు గుర్తించారు. దీంతో విషయమని అధికారులు చెబుతున్నారు. కరోనా కట్టడికి నాలుగు దశల లాక్‌డౌన్ మార్చి 22న జనతా కర్ఫ్యూ విధించే నాటికి రాష్ట్రంలో 12 వేల మంది విదేశాల నుంచి వచ్చారు. మార్చి 25న పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధించే నాటికి విదేశాల నుంచి వచ్చిన 17వేల మందిని పరీక్షించారు. అధికార వర్గాలు చెబుతున్నదాని ప్రకారం విదేశాల నుంచి వచ్చిన వారందర్నీ ప్రత్యేక పరిశీలనలో ఉంచినందున వైరస్ వ్యాప్తిచెందకూడదు. అప్పటికే లాక్‌డౌన్ పెట్టి మనుషుల కదలికలు, రవాణాపై పూర్తి ఆంక్షలు పెట్టేశారు. కానీ వైరస్ చైన్ ముందుగానే వ్యాప్తిలోకి వచ్చేయడం, కరోనాపై సరైన అవగాహన లేమి కారణంగా వైరస్ జనంలోకి చొచ్చుకుపోయింది. కృష్ణా, కర్నూలు, గుంటూరు జిల్లాల్లో కరోనా విజృంభించింది. భారీగా మరణాలు సంభవించాయి. రెండో దశ వరకు గ్రీన్‌జోన్‌లో ఉన్నాయనుకున్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు కూడా వైరస్ పాకింది. నాలుగో దశ లాక్‌డౌన్ చివరకు మొత్తం కేసులు 3042కి పెరగగా.. మరణాలు 62కు చేరుకున్నాయి. మొత్తంగా ఇప్పుడు కరోనా వ్యాప్తి తీవ్రత పెరిగింది. ప్రజలు కూడా ఇష్టం వచ్చినట్లుగా రావడంతో దీనిని అరికట్టడం అన్నది కష్టంగా మారింది.

శ్రీవారిని దర్శించుకున్న తమ్మినేని, మోపిదేవి

ఆర్థిక బిల్లును అడ్డుకోవడంపై మండిపడ్డ స్పీకర్

అచ్చెన్న నిజాయితీ రుజువు చేసుకోవాలన్న మోపిదేవి

తిరుమల,జులై2(ఆర్ఎన్ఎ): తిరుమల శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీమంత్రి ,ఎంపి మోపిదేవి వెంకట రమణలు గురువారం దర్శించుకున్నారు. వీరికి అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందించారు. నాలుగురోజుల పర్యటనలో భాగంగా బుధవారం తిరుమలకు చేరుకున్న స్పీకర్‌కు స్థానిక శ్రీకృష్ణ అతిథిగృహం వద్ద జిల్లా అధికారులు, టీటీడీ డిప్యూటీ ఈవో బాలాజీ స్వాగతం పలికారు. గురువారం స్పీకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు స్పీకర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం సుందరకాండ పారాయణంలో పాల్గొన్నారు. అనంతరం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి, శ్రీనివాస మంగాపురం ఆలయాన్ని దర్శించుకున్నారు. రాత్రి తిరుమలకు వచ్చి బస చేస్తారని అధికారులు తెలిపారు. శుక్రవారం తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారిని, శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామిని స్పీకర్ దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ మండలిలో టీడీపీ ఆర్థిక బిల్లును అడ్డుకోవడంతో ఇవాళ ఉద్యోగులకు జీతాలు నిలిచి పోయాయని పేర్కొన్నారు. పేదవారికి అందించే పెన్షన్లు సైతం ఆగిపోయాయన్నారు. సంక్షేమ పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించలేకపోతోందన్నారు. ప్రపంచంలో ఆర్థిక బిల్లును అడ్డుకున్న ఘటనలు ఎక్కడా జరగలేదని తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రజల సంక్షేమం కోసం నిర్ణయాత్మక పాత్ర పోషించాలన్నారు. 108,104 వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా విమర్శించడం సమంజసం కాదన్నారు. ప్రజల సంక్షేమంలో వైఎస్ ఒక్క అడుగు ముందుకు వేస్తే.... జగన్ 10 అడుగులు ముందుకు వేస్తున్నారని తమినేని సీతారాం కొనియాడారు. ఈఎస్ఐ స్కాంలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు తప్పు చేయకుంటే ధైర్యంగా ఎదుర్కోవాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ సూచించారు. రాజ్యసభకు ఎన్నికైన తరువాత గురువారం తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామివారిని వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఎంపీని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈఎస్ఐ స్కాంలో తాను తప్పుచేయలేదని అచ్చెన్నాయుడు నిరూపించు కోవాలని అన్నారు. తప్పు చేసేవారు ఎంతటి వారైనా శిక్ష నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. బీసీలను టీడీపీ ట్రంప్ కార్డుగా వాడుకుంటోందని విమర్శించారు. అచ్చెన్నాయుడు అవినితికి పాల్పడలేదని ఒక్క టీడీపీ నాయకుడు చెప్పడం లేదన్నారు. అరెస్ట్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నార న్నారు. అవినీతికి పాల్పడితే అచ్చెం అయినా... చంద్రబాబైన అరెస్ట్ కాక తప్పదని మోపిదేవి పేర్కొన్నారు. బీసీలు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వ్యక్తి జగన్ మాత్రమేనన్నారు. నాలుగు రాజ్యసభ సీట్లలో రెండు బీసీలకు కేటాయించారన్నారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించేలా జగన్ పరిపాలన చేస్తున్నారని మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎపి స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు

పోలీసు వాహనాలకు బ్యాక్టాక్లీన్

కరీంనగర్, జులై 2(నేటినిజంప్రతినిధి):కరీంనగర్ కమిషనరేట్‌లోని పోలీసు వాహనాలకు గురువారంనాడు కమిషనరేట్ కేంద్రంలో బ్యాక్టాక్లీన్ ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన వాహనాలన్నింటికీ ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముందస్తుచర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఈ బ్యాక్టాక్లీన్ విధానాన్ని పరిశీలించారు.వాహనాలను బ్యాక్టాక్లీన్ చేయించడం వల్ల ఎలాంటి బ్యాక్టీరియా వాహనాల్లోకి ప్రవేశించకుండా ఉంటుంది. వ్యక్తిగత వాహనాలకు 06నెలలు, ఎక్కువమందితో ప్రయాణించే వాహనాలకు 03నెలలు పనిచేస్తుంది. కరీంనగర్‌లోని కాకతీయ టయోటా కంపెనీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యంటివో జానీమియా, ఆర్ఐ మల్లేశం, స్థానిక టయోటాషోరూం సర్వీస్ మేనేజర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. కమిషనరేట్‌లోని పోలీసు అధికారులు వారికి సూచించబడిన సమయాల్లో వాహనాలను ఈ బ్యాక్టాక్లీన్‌కు తీసుకరావాలని చెప్పారు. విధినిర్వాహణ సందర్భంగా మాస్క్‌లను వినియోగించడం, సామాజికదూరం పాటించడం లాంటి చర్యలను తప్పకుండా పాటించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ల ఆవరణలో వివిధ రకాల రసాయనాలతో పిచ్‌కారీ చేయించాలని ఆదేశించారు. విధినిర్వాహణకు హాజరైన సందర్భాలలో తొలుత థర్మల్‌స్కానర్, పల్స్‌ఆక్సీమీటర్లతో తనిఖీ చేయించుకుని ప్రవేశించాలని సూచించారు. పరిశుభ్రత ప్రధానమని, వీలునుబట్టి సాధ్యమైనంత వరకు గంటకు ఒకసారి చేతులు కడుక్కొవాలని చెప్పారు. రోగనిరోధకశక్తిని పెంపొందించుకునేందుకు వివిధ రకాల వ్యాయామాలు, పౌష్టిక ఆహారం తీసుకోవడంతోపాటు కుటుంబసభ్యులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.

డ్రోన్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, జులై 2(నేటినిజంప్రతినిధి):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఆగస్టు 01 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

సంబంధిత ఎసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదు. ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్నీ సమీకరించకూడదు. పేన పేర్కొన్న ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు.

ఖరీఫ్ కాలంలో పంట దిగుబడిని గరిష్ఠంగా పెంచడానికి సరికొత్త వ్యవసాయ విధానాలు అవలంబించవలసిందిగా రైతులకు పిలుపునిచ్చిన కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

హైదరాబాద్, జులై 2:వ్యవసాయాన్ని లాభదాయకమైన కార్యకలాపంగా మార్చడానికి వ్యవసాయ భూముల రకాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల పంటలను పండించాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ విజ్ఞప్తి చేశారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో రుతుపవనాలు రావడంతో, పలు చోట్ల విత్తు నాటడం పూర్తయిందని, ఇతర ప్రాంతాల్లో ఆ ప్రక్రియ నడుస్తోందని దేశవ్యాప్తంగా రైతులకు రాసిన లేఖలో శ్రీ తోమర్ పేర్కొన్నారు. ఉత్పత్తిని పెంచడానికి ఉత్తమమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించమని శ్రీ తోమర్ తన లేఖలో వివరించారు.

పరిశ్రమలు మరియు వ్యాపారాలను ప్రభావితం చేసిన లాక్ డౌన్ కష్ట సమయంలో కూడా దేశంలోని రైతులు తమ వ్యవసాయ పనులను బాధ్యత, అంకితభావంతో పూర్తి చేశారని కేంద్ర వ్యవసాయ మంత్రి ప్రశంసించారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో గత మూడు నెలల నుండి దేశం కరోనావైరస్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కుంటోందని అన్నారు. రబీ పంటల కోత, అమ్మకం ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తయింది. వ్యవసాయ ఉత్పత్తి దేశ ఆర్థిక వ్యవస్థకు ఇరుసుగా మారింది అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.ఖరీఫ్ సీజన్లో ప్రధాన పంట అయిన వరిని పండించే ఉత్తమ పద్ధతులు, కలుపు మొక్కల నియంత్రణ, జీవాధార పురుగు మందుల వాడకం, సేంద్రియ ఎరువు, వర్మి కంపోస్ట్, రిడ్జ్ ఫ్యూరో పద్ధతి వంటి అనేక మంచి వ్యవసాయ పద్ధతుల గురించి శ్రీ తోమర్ తన లేఖలో రాశారు. పంట నాటడం, రైజోబియం బ్యాక్టీరియాతో పప్పుధాన్యాల విత్తన చికిత్స, భూసార నిర్ధారణ కార్డుకు అనుగుణంగా పొటాష్, భాస్వరం తో పాటు నత్రజని ఎరువుల సమతుల్య ఉపయోగం, ఉత్తమ నీటిపారుదల పద్ధతులను ఉపయోగించడం వంటి వివరాలతో దేశంలోని వివిధ ప్రాంతాల అవసరాలను వ్యక్తిగతంగా తన లేఖలో మంత్రి వివరించారు.సంగ్రహంగా, మెరుగైన పంట నిర్వహణ పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని అనేక రెట్లు పెంచవచ్చని మంత్రి చెప్పారు. ముందే ప్లాన్ చేయడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, వాటిని ఈ రంగంలో అమలు చేయడం చాలా అవసరం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఇచ్చిన నినాదాన్ని ఉటంకిస్తూ - "జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధన్" అని శ్రీ తోమర్ నొక్కిచెప్పారు, వ్యవసాయం, గ్రామాల కేంద్ర బిందువుగా ఆత్మనిర్భర్జ్ లేదా స్వావలంబన భారత్, ప్రధాని దార్శనికతకు నిదర్శనం. మనం సమృద్ధి గా ఖరీఫ్ పంటను నిర్ధారించాలి. ప్రస్తుత పరిస్థితిలో, రైతులు తమ సొంత సంక్షేమం కోసమే కాకుండా మొత్తం దేశం సంక్షేమం కోసం వ్యవసాయ ఉత్పత్తిని పెంచే అపారమైన బాధ్యతను భరిస్తున్నారు అని కేంద్ర మంత్రి శ్రీ తోమర్ అన్నారు.

కోవిడ్-19 సవాలు సమయంలోనూ కూడా రైతులకు ఎరువులు లభించేలా ఆర్‌సీఎఫ్ చర్యలు

హైదరాబాద్, జులై 2:రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎఫ్) భారత వ్యవసాయ రంగం యొక్క శ్రేయస్సుకు కట్టుబడి పని చేస్తోంది. కోవిడ్-19 వంటి అత్యంత సవాలు సమయంలో కూడా, ఆర్‌సీఎఫ్ తన అగ్ర బ్రాండ్ ఎరువులైన 'ఉజ్జ్వాలా' యూరియా మరియు 'సుఫాలా'లు ఖరీఫ్ సీజన్‌లో దేశ రైతులకు లభించేలా చూసుకుంది. కోవిడ్ మహమ్మారి విస్తరణ నేపథ్యంలోనూ ఆర్‌సీఎఫ్ సంస్థ ప్లాంట్లు పనిచేశాయి. వీటి నుంచి ఎరువుల ఉత్పత్తి తగినంత పరిమాణంలో జరిగింది. ఆర్‌సీఎఫ్ తాను తయారు చేసిన ఎరువులే కాకుండా దాదాపుగా రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వర్తకం చేసిన సంక్లిష్ట ఎరువులను కూడా భారత రైతాంగం కోసం అందుబాటులోకి తెచ్చింది. దేశంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం రైతులకు అవసరమైన డీఏపీ, ఏపీఎస్ (20: 20: 0: 13) మరియు ఎన్‌పీకే (10: 26:26)లను అందుబాటులోకి తెచ్చింది. తాజాగా ప్రచురించిన నివేదిక ప్రకారం ఆర్‌సీఎఫ్ సంస్థ టాప్ 500 ఇండియా ఫార్చ్యూన్ కంపెనీలలో 155వ స్థానానికి ఎగబాకింది. అంతకు ముందు సంస్థ 2018 వ ఏడాదిలో 191వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు తాజాగా ప్రకటించిన జాబితాలో 155వ స్థానానికి చేరుకుంది.

ఇంటర్‌బోర్డులో కరోనా కలకలం

ఆరుగురికి కరోనా పాజిటివ్

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఇంటర్ బోర్డులో కరోనా కలకలం చెలరేగింది.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని కంటైన్‌మెంట్ జోన్‌లలో జులై 31 వరకూ లాక్‌డౌన్ విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, నటులపై కూడా ఈ వైరస్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తాజాగా ఇంటర్ బోర్డులో ఆరుగురు సిబ్బందికి, 9 మంది కుటుంబ సభ్యులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. గతంలోనూ ఇంటర్ బోర్డులో ఆరుగురికి కరోనా పాజిటివ్ వచ్చింది. తాజాగా 130 మంది సిబ్బందికి కరోనా టెస్టులు చేయించుకున్నారు. ఇప్పటి వరకు 89 మంది ఫలితాలు వెల్లడించారు అధికారులు. ఇందులో భాగంగా ఆరుగురు బోర్డు సిబ్బందితో పాటు 9 మంది వాళ్ళ కుటుంబ సభ్యులకు కోవిడ్ పాజిటివ్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంటర్ బోర్డులో ఇప్పటి వరకు మొత్తం 21 మందికి కరోనా పాజిటివ్ సోకింది.

విధుల్లోకి చేరనున్న ఎంపిడివోలు: మంత్రి

కొమురంభీం,జులై2(ఆర్ఎన్ఎ): ఎంపీడీఓలు, కలెక్టర్ మధ్య విభేదాలు సర్దుకున్నాయని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రకటించారు. విభేదాల నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రంగంలోకి దిగారు. కలెక్టర్, ఉద్యోగులకు సంధి కుదిర్చేందుకు మంత్రి ప్రయత్నించారు. ఆసిఫాబాద్ లోని జెడ్పీ సమావేశంలో హాల్ లో జిల్లా ఎంపీడీఓలతో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఖరికి నిరసనగా ప్రస్తుతం సామూహిక సెలవుల్లో ఎంపీడీవోలు ఉన్నారు. ఈ వ్యవహారంపై మంత

పట్టణ అభివృద్ధికి చర్యలు చేపట్టండి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, జులై 2: నిర్మల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పట్టణంలో నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముషర్రఫ్ ఫారూఖీతో కలిసి మ్యాప్ ల ద్వారా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇప్పటికే పట్టణ ప్రగతిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించే మోడల్ మార్కెట్, మంచిర్యాల చౌరస్తా నుంచి న్యూ బస్టాండ్ వరకు రహదారి అభివృద్ధి పనులు, ధర్మసాగర్ చెరువు, బత్తిస్ ఘడ్, శ్యామ్ ఘడ్ కోట సుందరీకరణ, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, పట్టణంలో అనువైన చోట జాతీయ పతాకం ఏర్పాటు వంటి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ గంప్రత్ ఈశ్వర్, కమిషనర్ బాలకృష్ణ, డీఈ సంతోష్ కుమార్, నాయకులు రాంకిషన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి రూ.7500 ఆర్థిక సాయం చేయాలి

సిఎం సహాయనిధి లెక్కలు చెప్పాలి÷-సిందే కోదండరామ్ డిమాండ్..మద్దతు పలికిన పార్టీలు

హైదరాబాద్,జులై 2(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రూ.7500 ఆర్థిక సాయం చేయాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కోరారు. కరోనా కారణంఆ ఉపాధి లేక పోయిన అనేక కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని, తమ జీవనాధారం కూడా కోల్పోయారని అన్నారు. సీఎం సహాయనిధికి ఎన్ని నిధులు వచ్చాయో కూడా స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. కరోనా బాధితులను ఆదుకోవడంతో తెలంగాణ ప్రభుత్వ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కోదండరామ్ ఒక రోజు దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు తెలంగాణ తెదేపా అధ్యక్షుడు ఎల్.రమణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి రూ.7500 సాయం అందించాలన్నారు. సీఎం సహాయనిధికి ఎన్ని నిధులు వచ్చాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులపైనా స్పష్టత నివ్వాలని అన్నారు. ఇక రాష్ట్రంలో తప్పిదాలకు కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మొత్తం వనరులను కొవిడ్ నిర్మూలనకు ఖర్చు చేయాలన్నారు. న్యాయం జరిగే వరకు కొవిడ్ నిర్మూలన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కరోనా నేపథ్యంలో పేద ప్రజలను ఆదుకోవడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణలో టెస్టుల సంఖ్యను పెంచమని కోరుతున్నప్పటికి ప్రభుత్వం వినిపించుకోవడం లేదన్నారు. కరోనా కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్లు ఎక్కడ పనిచేయడం లేదన్నారు. కరోనాతో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికి ప్రభుత్వం సిబ్బందిని నియంలేదని, కరోనా కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

కంటైన్‌మెంట్ జోన్లలో ఈనెల 31 వరకు లాక్‌డౌన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులపై తెలంగాణ తెదేపా అధ్యక్షుడు ఎల్.రమణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు కోరినప్పటికి ఫలితం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేవని ముఖ్యమంత్రి మాట్లాడం సరికాదన్నారు. కరోనా సోకిన అందరికి గాంధీనే చికిత్స అందిస్తామని చెప్పి.. తెరాస ఎమ్మెల్యేలకు మాత్రం ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారని విమర్శించారు. కరోనా చికిత్సను ఆరోగ్య శ్రీలో చేర్చి పేదలకు భరోసా కల్పించాలని, ఆస్పత్రుల్లో వసతులను మెరుగుపరచాలన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి వరద

కాలవ్వలకు గండిపడడం దారుణం
నాణ్యతాలోపంపై విచారణ జరగాలి
గండితో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలి
కొండపోచమ్మ కాల్వల గండలను పరిశీలించిన ఉత్తమ్ బృందం

గజ్వేల్,జులై2(ఆర్ఎన్ఎ): ప్రాజెక్టు ప్రారంభించిన నెల రోజుల్లోనే కాలువలకు గండి పడటం ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవు తోందని పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నాణ్యతలేని కట్టడాలు చూస్తుంటే అవినీతి ఏ మేరకు జరిగిందో కూడా అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం అత్యధికంగా కోట్ చేసి నిర్మించడమే గాకుండా వాటిలో కూడా నాణ్యతను పక్కన పెట్టారనడానికి కొండపోచమ్మ కాల్వలే నిదర్శనమని అన్నారు. పిసిసి చీఫ్ ఉత్తమ్ నేతృత్వంలో కాంగ్రెస్ బృందం బుధవారం ఉదయం గండిపడ్డ కొండపోచమ్మకాల్వను పరిశీలించింది. అలాగే స్థానికులను కలసి వారితో మాట్లాడింది. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ ఇదంతా చూస్తుంటే ఇవి రైతుల కోసమా.. లేక కేసీఆర్ కోసమా.. అనేది అర్థం కావడం లేదన్నారు. లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ప్రాజెక్టుల్లో అవినీతిపై రాష్ట్ర స్థాయిలో నిలదీస్తామ న్నారు. కాలువలకు గండి పడటం సహజం అంటున్న ఈఎన్‌సీకి అసలు సిగ్గుందా అని ఉత్తమ్ ప్రశ్నించారు. మీరు గండ్లు పడే ప్రాజెక్టులు, కాలువలు నిర్మిస్తున్నారా అని నిలదీశారు. ఇది సహజం అంటున్న ఈఎన్‌సీని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కాలువకు గండి పడితేనే ఇలా ఉంటే.. ప్రాజెక్టులకు గండి పడితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుందో ప్రజలే గుర్తించాలన్నారు. కాలువ గండిపడి నష్టపోయిన శివారు వెంకటాపూర్ బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పనులు ఎంత నాసిరకంగా జరుగుతున్నాయో చెప్పడానికి కొండపోచమ్మ ప్రాజెక్టులకు పడుతున్న గండ్లు నిదర్శనం అని ఉత్తమ్ అన్నారు. తెలంగాణ ప్రజలను, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి వేలకోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు ఇలా కొట్టుకుపోతే భవిష్యత్ ఏమిటి అనప్ప భయం కలుగుతోందన్నారు. అవినీతి అక్రమాలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని,ఊరుకునేది లేదు..అక్రమాలకు పాల్పడిన ఇఏన్.సిని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. నష్టాన్ని మొత్తం కాంట్రాక్టర్ నుంచి వసూలు చేయాలని అన్నారు. ముంపునకు గురైన గ్రామాలకు, నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. చిన్న ప్రవాహానికి కాలువలకు గండ్లు పడితే ఇక్కడ ప్రాజెక్టుల నాణ్యత ఎలా ఉందో కాబట్టి మొత్తం అవినీతిపై విచారణ జరపాల్సి ఉందని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం నియోజకవర్గమే ఇలా ఉంటే ఇక రాష్ట్రం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ గండి పడిన వెంకటాపుర గ్రామాన్ని టీపీసీసీ బృందం సందర్శించి గండిని పరిశీలించింది. టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి తదితర నాయకులు వెంట ఉన్నారు. కొండపోచమ్మ కాలువ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలంచేందుకు గౌరరం గ్రామానికికె చేరుకున్న టీపీసీసీ చీఫ్ ఉత్తమ్, కాంగ్రెస్ బృందానికి డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక ప్రజలను కలసి వివరాలు సేకరించారు. నష్టం గురించి ఆరా తీసారు.

కరోనాను అరికట్టడంలో నిర్లక్ష్యం తగదు: డిసిసి

కరీంనగర్,జులై1(నేటినిజంప్రతినిధి): కరోనా వ్యాధిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యానారయణ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ కేసులు పెరుగుతుండటంతో ఇప్పుడు ప్రభుత్వాలు పూర్తిగా చేతులెత్తయటం సిగ్గుచేటన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనే ఎంతో వ్యత్యాసం కన్పిస్తోందన్నారు. రాష్ట్రంలో కొవిడ్ నిర్ధారణ కేసులు చాలా తక్కువగా చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు లేక కరోనా బాధితులు మృత్యువాత పడుతున్నారన్నారు.

మొదటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ కొవిడ్ కేసుల విషయంలో వ్యవహరించిన తీరు దారుణంగా ఉందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా కరోనా కేసులు మరింత పెరుగుతున్నాయన్నారు. ఇందుకు పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని ఆయన అన్నారు. పేదలను ఆదుకునేందుకు కరోనా వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చి దాని ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. కరోనా రోగులు చనిపోయే ప్రమాదంలో ఉన్నా ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజధాని నగరం ఇప్పుడు కల్లోల పరిస్థితిలో ఉందని, ఎప్పుడు, ఎక్కడ కరోనా వైరస్ విజృంభిస్తుందో తెలియక ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని అన్నారు. ఒక సామాన్యుడు కరోనా సోకితే ఎక్కడికి వెళ్లి వైద్యం చేయించుకోవాలో తెలియని దుర్భర పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని పేదలకు వైద్యం అందేలా చేయాలని అన్నారు.

అమెరికాలో ఒక్కరోజే 50వేల కేసులు నమోదు

వాషింగ్టన్,జులై2(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని కరోనా మహమ్మారి వణికిస్తోంది. అన్నిదేశాల్లోనూ రోజురోజుకూ కొత్తగా వేల సంఖ్యలో పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. అమెరికాలో కల్లోలం సృష్టించిన ఈ వైరస్ మరింత విజృంభిస్తున్నది. కేవలం బుధవారం ఒక్కరోజే అత్యధికంగా ఆ దేశంలో 50వేలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు అమెరికాలో సుమారు 2.6మిలియన్ల కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కాలిఫోర్నియా రాష్ట్రంలో 24గంటల వ్యవధిలో 9,740పాజిటివ్ కేసులు నమోదుకాగా ఇప్పటి వరకు 52,788 కేసులు నమోదయ్యాయి. టెగ్జాస్, అరిజోనా, నార్త్ కరోలినా, జార్జియాలో రికార్డుస్థాయిలో కేసులు నమోదయ్యాయి. జూన్‌లో ఈ రాష్ట్రాల్లో దాదాపు 8లక్షల పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. అమెరికాలో ఇప్పటివరకు దాదాపు 2.6లక్షల మిలియన్ల మందికిపైగా కరోనా సోకగా 1,28,044 మంది మృతి చెందారని, 7,29,994 మంది కోలుకున్నారని జాన్ హోప్కిన్స్ యూనివర్సిటీ తన నివేదికలో వెల్లడించింది.

కరోనా కంట్రోల్‌లో కెసిఆర్ సర్కార్ విఫలం

బంట్రోత్ ఉద్యోగం చేస్తున్న ఈటెల: జగ్గారెడ్డి

హైదరాబాద్,జులై2(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణలో తెలంగాణ సర్కార్ ఘోరంగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. మంత్రి ఈటెల కేవలం బంట్రోత్ ఉద్యోగం చేస్తున్నారని మండిపడ్డారు. చప్పట్లు కొట్టడం, దీపాలు వెలిగించడం తప్ప.. ఆస్పత్రుల్లో సిబ్బందిని నియమించడం లేదని విమర్శించారు. గాంధీ ఆస్పత్రిలో వైద్యులకు సరైన సదుపాయాలు లేవన్నారు. కేవలం బులెటిన్లు విడుదల చేయడానికే ఆరోగ్యమంత్రి ఈటల రాజేందర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. గాంధీ ఆస్పత్రిలో చేరాలంటేనే భయమేస్తుందంటూ ఫేస్‌బుక్‌లో పెడుతున్నా.. సీఎం కేసీఆర్ ఇంత వరకు స్పందించలేదన్నారు. మంత్రి ఈటల పోస్ట్‌మన్ డ్యూటీ చేస్తున్నారు. ఇప్పుడు కావాల్సింది కాళేశ్వరం, కొండపోచమ్మ ప్రాజెక్టులు కాదని.. కరోనా బాధితులను రక్షించడమే సీఎం బాధ్యత అన్నారు. ఉన్న నిధులన్నీ ప్రాజెక్టులకు మళ్లించారని.. ఆరోగ్యశ్రీలో రూపాయి లేదన్నారు. ప్రజల్ని కాపాడుతారా?.. కాంట్రాక్టర్ల జేబులు నింపుతారా? అని జగ్గారెడ్డి ఘాటుగా ప్రశ్నించారు.

వైద్య సిబ్బందికి ఇండిగో ఆఫర్

ఛార్జీల్లో 25శాతం రాయితీ

న్యూఢిల్లీ,జులై2(ఆర్ఎన్ఎ): డాక్టర్లు, నర్సులకు ఇండిగో ఎయిర్‌లైన్స్ ఆఫర్‌ను ప్రకటించింది. డాక్టర్లకు, నర్సులకు ప్రయాణ ఛార్జీల్లో 25 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ తెలిపింది. కరోనా వైరస్ మహమ్మారికి వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో ముందుండి పోరాడుతున్నందున వీరికి ఈ ఏడాది చివరి వరకు విమాన ఛార్జీలపై రాయితీలు కల్పిస్తునట్లు పేర్కొంది. నర్సులు, వైద్యులు చెక్ ఇన్ సమయంలో వారి గుర్తింపును, ఆస్పత్రి ఐడీలను అందించాల్సి ఉంటుందని తెలిపింది. ఇండిగో వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ చేసేటప్పుడు కూడా డిస్కౌంట్ ఇవ్వబడుతుందని తెలిపింది. ఈ ఆఫర్ ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అమల్లో ఉంటుందని పేర్కొంది. కోవిడ్-19 సంక్షోభం నేపథ్యంలో రెండు నెలల విరామం తర్వాత మే 25న విమానాలు తిరిగి తమ సర్వీసులను ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశీయ విమానాల్లో ప్రయాణీకుల రవాణా తక్కువగా ఉంటూ వస్తుంది. విమానయానశాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి స్పందిస్తూ... జులై 1న 785 విమానాల్లో 71,471 మంది ప్రయాణికులు ప్రయాణించారన్నారు. అంటే సగటున ఒక విమానంలో 91 మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. కాగా దేశంలో అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై నిషేదం ఇంకా కొనసాగుతూనే ఉంది.

జార్ఖండ్ సహియాలు: సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు స్ఫూర్తి

హైదరాబాద్, జులై 2:మార్చి 13న జార్ఖండ్ లోని బొకారో జిల్లా తేలో గ్రామానికి కమరున్నీసా, ఆమె భర్త నూర్ మహమ్మద్ వచ్చారు. వారు జమాత్ లో పాల్గొని ఇల్లు చేరారు. విమానాశ్రయంలో జరిపిన వైద్య పరీక్షల అనంతరం ఊళ్ళోనే హోమ్ క్వారంటైన్ లో ఉండాలని వాళ్ళకు చెప్పారు. సహియా గా పిలిచే అక్కడి ఆశా కార్యకర్త రీనాదేవి ఈ సమాచారాన్ని తన ఇంటింటి సర్వేలో భాగంగా సేకరించింది.

ఆమె వెంటనే ఆ బ్లాక్ వైద్యాధికారికి సమాచారం తెలియజేసింది. నిబంధనలకు అనుగుణంగా హోమ్ క్వారంటైన్ పాటించాల్సిందిగా ఆ జంటకు కౌన్సిలింగ్ ఇచ్చింది. వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా తెలుసుకుంటూ ఉంది. అవసరమైన వైద్య సదుపాయం అందేట్టు చూసింది. ఈ క్రమంలో కమరున్నీసా కు పాజిటివ్ గా నిర్ధారణ కావటంతో వెంటనే బొకారో జనరల్ ఆస్పత్రిలో ఆమెను క్వారంటైన్ చేశారు. మరునాడే ఒక వైద్య బృందం వాళ్ళ ఇంటికి వెళ్ళేలా సహియా రీనాదేవి తగిన చర్యలు తీసుకుంది. కుటుంబ సభ్యులందరూ హోమ్ క్వారంటైన్ లో ఉండేలా సహాయపడింది. ఆ జంటకు వైద్యసాయం అందించటంతోబాటు కుటుంబ సభ్యులందరూ క్వారంటైన్ లో ఉండాల్సిన అవసరాన్ని నచ్చజెప్పి వ్యాధి విస్తరించకుండా జాగ్రత్త పడింది. సకాలంలో సానుకూలంగా స్పందించి రీనాదేవి వ్యవహరించిన తీరు కారణంగా ఆ కుటుంబంలో ఇతరులకు వైరస్ సోకకుండా కాపాడగలిగింది.

జార్కండ్ లోని ఆశా కార్యకర్తలను సహియాలుగా పిలుస్తారు. మారుమూల ప్రాంతాలలో,ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో సైతం వైద్య సేవలు అందేలా వారు కృషి చేశారు. ఆ రాష్ట్రంలో మొత్తం42,000 మంది సహియాలు, వారికి సహాయకారులుగా 2260 మంది సహియా సాథీలు, 582 మంది బ్లాక్ ట్రెయినర్లు, 24 జిల్లాల కమ్యూనిటీ మొబిలైజర్లు, రాష్ట్రస్థాయి వనరుల కేంద్రం ఉన్నాయి. ఈ కార్యక్రమం ఆరంభమైనప్పటినుంచి సహియాలు ఎంత అంకిత భావంతో పనిచేసేవారో సమాజానికి తెలిసి వచ్చింది. వెళ్ళటానికి కూడా సాధ్యంకాని మారుమూల గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు అందటానికి వారి కృషి ఎంతగానో ఉపయోగపడింది.

2020 మార్చి నుంచి కోవిడ్ సంబంధ సేవలలో సహియాలు నిమగ్నమయ్యారు. తరచు సబ్బునీళ్ళతో చేతులు కడుక్కొవటం, మాస్కుల వాడకం, బహిరంగ ప్రదేశాలకు వెళుతున్నప్పుడు మాస్కుల వాడకం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు పాటించాల్సిన నియమాల వంటి ముందస్తు జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించటంలో కీలపాత్ర పోషించారు. అదే విధంగా వ్యాధి సోకినవారిని గుర్తించటంలో కూడా సహాయపడ్డారు.

జార్ఖండ్ రాష్ట్రం జూన్ 18 నుంచి 25 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ సోకే అవకాశమున్న జనాభాను గుర్తించే ప్రజారోగ్య సర్వే కార్యక్రమం చేపట్టింది. మొదటి రోజు గ్రామ స్థాయిలోను, పట్టణాలలోను సమావేశాలు జరిపి క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలను, చేపట్టాల్సిన కార్యక్రమాలను ఖరారు చేసింది. ఆ తరువాత వరుసగా ఇంటింటికీ సర్వే చేపట్టింది. ఇందులో దాదాపు 42,000 మంది సహియాలు కీలకపాత్ర పోషించారు. వేలాది ఇళ్లకు తిరిగి ఫ్లూ తదితర ఊపిరితిత్తుల సమస్యలున్నవారిని, దీర్ఘ కాల వ్యాధులతో బాధపడుతున్నవారిని, ఐదేళ్లలోపు ఉండి టీకాలు వేయించుకోని పిల్లలను, నిర్దిష్ట కాలంలో చికిత్సలు పొందాల్సిన గర్భిణులను గుర్తించారు. అదే సమయంలో ఇతర వ్యాధులు కూడా గుర్తించారు. అలా కొవిడ్ సోకే అవకాశమున్నవారి సమాచారాన్ని సబ్ సెంటర్, బ్లాక్, జిల్ల వైద్య బృందాలకు తెలియజేసారు.

ఈ సర్వే సమయంలో సహియాలు కౌన్సిలింగ్ తో బాటు పసికందుల సంరక్షణ, దీర్ఘకాల వ్యాధులున్నవారి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజెప్పటం లాంటి బహుళ బాధ్యతలు నిర్వర్తించారు. అందువలన ఆ ఇళ్ళకు వేరు వేరు పనులమీద పదే పదే వెళ్లాల్సిన అవసరాన్ని కూడా తగ్గించగలిగారు.జార్ఖండ్ లోని ఆశా కార్యకర్తలు లేదా సహియాలు మాతృత్వం, జననాలు, పిల్లల ఆరోగ్యం వంటి విషయాలలో తమ అంకిత భావాన్ని ప్రదర్శించారు. ఇప్పుడు కోవిడ్ సంబంధ కార్యకలాపాలలో కూడా సందర్భానికి తగినట్టు వ్యవహరించి అందరి మన్ననలూ పొందగలిగారు.

సింగరేణిలో మోగిన సమ్మె సైరన్

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్ణయం
నిలిచిపోనున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా

కరీంనగర్/వరంగల్,జులై2(ఆర్ఎన్ఎ): బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణిలో సమ్మె సైరన్ మోగింది. గురువారం ఉదయం షిఫ్ట్ నుంచి అన్ని గనుల్లో సమ్మె సంపూర్ణంగా కొనసాగుతోంది. అటు ఇతర రాష్ట్రాల్లోని కోల్ ఇండియా గనుల్లోనూ 72 గంటల సమ్మె ప్రారంభమైంది. ఆత్మ నిర్భర భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వారికి అప్పగించేందుకు నిర్ణయించడం, వేలం పక్రియ కూడా చేపట్టడంతో జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్త మూడు రోజుల సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం సింగరేణిలోనూ కార్మికుల సమ్మె ప్రారంభమైంది. సింగరేణి విస్తరించి ఉన్న భద్రాద్రి కొత్తగూడెం నుంచి మొదలు కొమురంభీం జిల్లా వరకు ఉన్న అన్ని భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు గురువారం నుండి 3 రోజుల పాటు సమ్మెలో పాల్గొననున్నారు. కోల్ ఇండియా,సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను వేలం వేయడాన్ని నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇప్పటికే యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చాయి. దేశవ్యాప్తంగా 50 బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, కార్మిక చట్టాల సవరణను వెనక్కితీసుకోవాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్, ఇఫ్టూ తదితర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికులందరికీ హెచ్‌పీసీ వేతనాలు ఇవ్వాలని కూడా వారు కోరుతున్నారు.

ప్రధాన సంఘాలన్నీ సమ్మెలో ఉండనుండటంతో 19 ఓపెన్‌కాస్టులతో పాటు 45 మైన్‌లలో బొగ్గు ఉత్పత్తి, రవాణా నిలిచిపోనుంది. దాదాపు 46 వేల మంది ఈ సమ్మెలో పాల్గొనే అవకాశముంది. సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాల్లోని 12 ఏరియాల్లో సమ్మెను విజయవంతం చేసేలా కార్మిక సంఘాలు బుధవారం విస్తృతంగా ప్రచారం చేశాయి. టీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ గురువారం ఒక్కరోజు మాత్రమే సమ్మెకు పిలుపునిచ్చింది.

ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలి: కవిత

బొగ్గు గనుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని మాజీ ఎంపీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మికులు విధులు బహిష్కరించారు. కార్మికుల సమ్మెతో గనులు అన్ని మూతపడ్డాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత ట్విట్టర్ ద్వారా స్పందించారు. బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు వేలం వేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా వేలాదిమంది బొగ్గు గని కార్మికులు సమ్మెలో ఉన్నారన్నారు. ఈ క్రమంలో టీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థ టీబీజీకేఎస్ సైతం సమ్మెలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా తాము డిమాండ్ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

నిర్మల్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అధికారులకు సూచించిన మంత్రి ఇంద్ర

నిర్మల్,జులై2(ఆర్ఎన్ఎ): నిర్మల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు

. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పట్టణంలో నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముషర్రఫ్ ఫారూఖీతో కలిసి మ్యాప్‌ల ద్వారా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఇప్పటికే పట్టణ ప్రగతిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించే మోడల్ మార్కెట్, మంచిర్యాల చౌరస్తా నుంచి న్యూ బస్టాండ్ వరకు రహదారి అభివృద్ధి పనులు, ధర్మసాగర్ చెరువు, బత్తిస్ ఘడ్, శ్యామ్ ఘడ్ కోట సుందరీకరణ, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, పట్టణంలో అనువైన చోట జాతీయ పతాకం ఏర్పాటు వంటి పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ గంప్రత్ ఈశ్వర్, కమిషనర్ బాలకృష్ణ, డీఈ సంతోష్ కుమార్, నాయకులు రాంకిషన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

10.నిర్మల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

విండీస్ క్రికెట్ దిగ్గజం వీక్స్ కన్నుమూత

లండన్,జులై2(ఆర్ఎన్ఎ): వెస్టిండీస్ లెజండరీ బ్యాట్స్‌మన్ సర్ ఎవర్టన్ వీక్స్(95) బుధవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల విండీస్ క్రికెట్ బోర్డుతో పాటు పలు దేశాల క్రికెట్ బోర్డులు, క్రికెటర్లు సంతాపం తెలియజేశారు. 2019 జూన్‌లో వీక్స్